# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 298, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -02 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## అమెరికాలో ఇంగ్లీష్ ని అధికార భాష చేసే దిశగా ట్రంప్ అడుగులు




2

అమెరికాలో మొత్తం రాష్ట్రాల సంఖ్య 50

ఇంగ్లీష్ ని అధికారిక భాషగా స్వీకరించిన 32 రాష్ట్రాలు

టెక్సాస్ వంటి రాష్ట్రాల్లో అధికారిక భాషకు సంబంధించి సమస్యలు

## ఈ నెల 8 నుంచి మణిపూర్‌లోని అన్ని మార్గాల్లో రాకపోకలు సాగాలి : కేంద్ర హెూంమంత్రి



2

న్యూఢిల్లీ : : రెండు తెగల మధ్య వైరంతో రెండేళ్లుగా అట్టుడుకుతున్న మణిపూర్ లో శాంతి భద్రతల పరిస్థితిపై శనివారం కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న మణిపూర్‌లో భద్రతా పరిస్థితులపై ఆయన సమీక్ష జరిపారు. మార్చి 8వ తేదీ నుంచి రాష్ట్రంలోని మిగతా..2లో

## పిల్లలను అన్ని షోలకు అనుమతించాలి: తెలంగాణ హైకోర్టు



2

మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట

16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని సవరణ ఉత్తర్వులు జారీ

మరోవైపు బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరణ

## రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం : లోకేష్



2లో

అమరావతి :: రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యం అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి గురు వైభవోత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని పాదుకా పట్టాభిషేక మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మంత్రాలయంలో లోకేష్ రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమని.. మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో మంత్రి పర్యటించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఆరు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

# గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు: సీఎం చంద్రబాబు

### ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు ఎలా తెలుస్తాయి?

చిత్తూరు జిల్లాలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

జీడీ నెల్లూరులో ప్రజా వేదిక సభ

పేదల జీవితాల్లో వెలుగు రావాలనేదే తన ఆకాంక్ష అని వెల్లడి

ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు నిత్యం కృషి చేస్తున్నాం

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ఆయన ప్రసంగించారు. పేదల జీవితాల్లో వెలుగు రావాలనేదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, ఆ ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు అని వ్యాఖ్యానించారు. అయితే, ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి నెల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని, మిగతా..2లో



## రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు: కేటీఆర్

వివరాలు 2లో..



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించిన కేటీఆర్

నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయని విమర్శ

కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధులు, నియామకాలకు పూర్తి న్యాయం చేశారన్న కేటీఆర్

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన వారి ఆచూకీ కొన్ని గంటల్లో లభించే అవకాశముంది



2

- 5.8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయన్న మంత్రి
- మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లుగా తెలుస్తోందన్న మంత్రి
- సొరంగంలో లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వివరించే వాళ్లకు తెలియదని ఆగ్రహం

## గంగాధర నెల్లూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు



2లో

(మార్చి 1) రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

మధ్యాహ్నం 12 గంటలకు 87.96 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి

ఓ కల్లు గీత కార్మికుడి పరిస్థితి చూసి చలించిపోయిన చంద్రబాబు

అమరావతి : (మార్చి 1) ఏపీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకే 87.96 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయింది. రూ.2,397 కోట్ల మేర లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారు. జియో ట్యాగ్ విధానం ద్వారా పెన్షన్ పంపిణీని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ కాలనీలో లబ్ధిదారుల మిగతా..2లో

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్ ఆవిష్కరించిన సీఎం

### ప్రపంచ స్థాయి ప్రమాణాలతో.. ప్రతి సంవత్సరం ఒక్కో తరగతిని పెంచుకుంటూ..

2లో



- పోలీస్ స్కూల్ విద్యార్థుల కోసం సిద్ధం చేసిన యూనిఫామ్ నమూనాలను పరిశీలించారు
- అంతర్జాతీయ స్థాయిలో స్థాయిస్థాదిగేలా నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు
- 205-26 విద్యాసంవత్సరానికి 1 నుంచి 5వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం
- రేవంత్ ప్రభుత్వం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది

హైదరాబాద్ : అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యాభ్యాసం అందించేందుకు ఉద్దేశించిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఇవాళ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్కూల్ విద్యార్థుల కోసం సిద్ధం చేసిన యూనిఫామ్ నమూనాలను పరిశీలించారు.

# ఆశావర్కర్లపై బాబు వరాల జల్లు

### ఆశా వర్కర్ల మొదటి 2 ప్రసవాలకు ఇకపై 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు



2లో

- ఆశా కార్యకర్తల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలని నిర్ణయం
- చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది
- ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 42,752 మంది (గ్రామాల్లో 37,017, పట్టణాల్లో 5,735) ఆశా కార్యకర్తలు ఉన్నారు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆశా వర్కర్లకు వరాల జల్లు కురిపించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆశా వ ర్కర్ల సమ స్యలు, రిజినల్, వేతనాలు, సెలవుల అం శాలను సమర్థంగా పరిష్కరించారు. ఆశా కార్యకర్తల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.

## ముఖ్యమంత్రులతో సంబంధం లేకుండా అభివృద్ధి కోరుకునే వ్యక్తిని



- కేంద్ర పథకాలను అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశానన్న కిషన్ రెడ్డి
- అబద్ధాలు చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని వెల్లడి
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టీకరణ

## స్క్రిప్ట్ ఎవరిచ్చినా... అనుభవించేది 'రాజా'నే: వంగలపూడి అనిత



2

తనకు స్క్రిప్ట్ సజ్జల ఇచ్చారన్న పోసాని

ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదన్న అనిత

రెడ్ బుక్ ప్రకారం ముందుకెళితే వైసీపీ నేతలు రోడ్లపై తిరగలేరని హెచ్చరిక

అమరావతి : వర్గ వైషమ్యాలను రెచ్చగొట్టేలా మాట్లాడడంతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, ఆయన కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా మాట్లాడిన మిగతా..2లో

## అమెరికాలో ఇంగ్లీష్ ని అధికార భాష చేసే దిశగా ట్రంప్ అడుగులు

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్ ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రమాణస్వీకారం చేసిన రోజునే పెద్ద సంఖ్యలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. అమెరికా చరిత్రలోనే తొలిసారిగా ఇంగ్లీష్ ని అధికారిక భాషగా చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై ట్రంప్ సంతకం చేయబోతున్నారని వైట్ హౌస్ కి చెందిన ఒక అధికారి తెలిపారు. అమెరికాలో మొత్తం 50 రాష్ట్రాలు ఉంటే... 32 రాష్ట్రాలు ఇంగ్లీష్ ని తమ అధికారిక భాషగా స్వీకరించాయి. టెక్సాస్ వంటి రాష్ట్రాల్లో భాషకు సంబంధించి సమస్య ఉంది. టెక్సాస్ లో స్పానిష్ మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్ తీసుకునే నిర్ణయంపై ఇతర రాష్ట్రాలు ఎలా స్పందిస్తాయనే ఆసక్తి నెలకొంది. 2015లో న్యూయార్క్ లో జరిగిన ఒక సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ... మనది ఇంగ్లీష్ మాట్లాడే దేశమని అన్నారు.

## ఈ నెల 8 నుంచి మణిపూర్‌లోని అన్ని మార్గాల్లో రాకపోకలు సాగాలి : కేంద్ర హెూంమంత్రి

మొదటి పేజి తరువాయి

అన్ని మార్గాల్లో ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాకపోకలను అడ్డుకునే వారిపై, రోడ్ల దిగ్బంధాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలన్నారు. మణిపూర్ అంతర్జాతీయ సరిహద్దు వెంట డిజిగ్నేటెడ్ ఎంట్రీ పాయింట్లకు ఇరువైపులా ఫెన్సింగ్ వర్క్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, మాదకద్రవ్యాల బెడదలేని రాష్ట్రంగా మణిపూర్‌ను తీర్చిదిద్దాలని హెూం మంత్రి షా ఆదేశించారు. మణిపూర్‌లో డ్రగ్ ట్రేడ్ నెట్‌వర్క్‌ను సమూలంగా నిర్మూలించాలని సూచించారు. నార్త్ అవెన్యూలో మధ్యాహ్నం 11 గంటలకు జరిగిన ఈ కీలక సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలిటరీ అధికారులు పాల్గొన్నారు.కాగా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం అక్కడి పరిస్థితులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరగడం ఇదే మొదటిసారి. 2023 మే నెలలో మణిపూర్‌లోని మైతీ, కుకీ తెగల మధ్య తలెత్తిన వైరం తీవ్ర హింసాకాండకు దారితీసింది. ఈ హింసాత్మక ఘటనల్లో సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ ఇటీవల రాజీనామా చేయడంతో ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు.శాంతిని నెలకొల్పే చర్యల్లో భాగంగా ప్రజలు తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను వారం రోజుల్లోగా అప్పగించాలని మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఇటీవల విజ్ఞప్తి చేశారు. దాంతో వారం రోజుల వ్యవధిలో 300కు పైగా ఆయుధాలను ప్రజలు అప్పగించినట్టు సమాచారం.

## పిల్లలను అన్ని షోలకు అనుమతించాలి: తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్ : తెలంగాణలోని మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని న్యాయస్థానం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. మరోవైపు తెలంగాణలో బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరించింది. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేసింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సమయంలో జస్టిస్ బి. విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెకండ్ షోలకు పిల్లలు వెళ్లడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు... రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 ఏళ్ల లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ విషయమై అన్ని వర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో మల్టీప్లెక్స్ యాజమాన్యాలు హైకోర్టు ఉత్తర్వులపై మధ్యంతర పిటిషన్ దాఖలు చేశాయి. పిల్లల ప్రవేశంపై ఆంక్షల కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీనిపై రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకునేవరకు హైకోర్టు ఆంక్షలను ఎత్తివేయాలని కోరాయి. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం గత ఉత్తర్వులను సవరించి, 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది.

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన వారి ఆచూకీ కొన్ని గంటల్లో లభించే అవకాశముంది

హైదరాబాద్ : ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీ మరికొన్ని గంటల్లో లభించే అవకాశముందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్ చేస్తున్నామని తెలిపారు. మనుషుల ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై ఆయన మాట్లాడుతూ, 5.8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని అన్నారు. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లుగా తెలుస్తోందని వెల్లడించారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. పనులు వేగంగా జరగడం లేదని కొందరు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కానీ ఎస్ఎల్‌బీసీ సొరంగంలో లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వాళ్లకు తెలియదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం 200 కిలోమీటర్ల సొరంగం తవ్వినట్లు హరీశ్ రావు చెబుతున్నారని, మరి గత పదేళ్లలో ఎస్ఎల్‌బీసీలో 20 కిలోమీటర్లు కూడా ఎందుకు తవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో దీనిని పూర్తి చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదేమోనని వ్యాఖ్యానించారు.

## గంగాధర నెల్లూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఓ కల్లు గీత కార్మికుడి కుటుంబ పరిస్థితి చూసి చలించిపోయిన సీఎం చంద్రబాబు... అతడి ఇద్దరు మనవరాళ్లకు రూ.2 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ఇద్దరు ఆడపిల్లలను వెల్ఫేర్ స్కూల్లో చేర్చాలని, ఆ కల్లు గీత కార్మికుడి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వాత్సల్య పథకం కింద ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.4 వేలు చొప్పున ఇద్దరు ఆడపిల్లలకు మొత్తం రూ.8 వేలు... 18 సంవత్సరాలు నిండే వరకు వారికి అందించేలా ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనలో భాగంగా, గంగాధర నెల్లూరులో స్థానికులను పలకరించిన చంద్రబాబు వారితో సెల్ఫీ దిగారు.

## ముఖ్యమంత్రులతో సంబంధం లేకుండా అభివృద్ధి కోరుకునే వ్యక్తిని

హైదరాబాద్ : పార్టీలు, ముఖ్యమంత్రులతో సంబంధం లేకుండా తెలంగాణ అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని తాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రులకు ఎన్నో లేఖలు రాశానని చెప్పారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10 లక్షల కోట్ల విలువైన పనులను తాము ఇప్పటికే వివరించామని అన్నారు. తాను ఇతర కేంద్రమంత్రులను బెదిరించానంటూ కాంగ్రెస్ నేతలు దిగజారుడు మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నిర్మించే ఏడు టెక్స్‌టైల్ పార్కులలో ఒకటి తెలంగాణకు తీసుకువచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం ఆర్ఆర్ఆర్‌ను మంజూరు చేసిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. హామీలను పక్కన పెట్టి బీజేపీపై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.

## స్క్రిప్ట్ ఎవరిచ్చినా... అనుభవించేది 'రాజా'నే: వంగలపూడి అనిత

మొదటి పేజి తరువాయి

సినీ నటుడు పోసాని కృష్ణమురళికి కోర్టు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. అయితే, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ నే తాను మీడియా ముందు చెప్పేవాడినని పోలీసు విచారణలో పోసాని చెప్పారు. ఈ మేరకు నేరాన్ని అంగీకరిస్తూ నేరాంగీకరణపత్రంపై సంతకం చేశారు. దీనిపై ఏపీ హెూం మంత్రి అనిత మాట్లాడుతూ... స్క్రిప్ట్ ఎవరిచ్చినా అనుభవించేది రాజానే అని పోసానిని ఉద్దేశించి అన్నారు. వాక్ స్వాతంత్ర్యం ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని చెప్పారు. అనంతపురంలో జరిగిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ లో అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వైసీపీ నేతలకు అనిత వార్నింగ్ ఇచ్చారు. పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా 17 కేసులు ఉన్నాయని తెలిపారు. తాము కక్షపూరితంగా వ్యవహరించలేదని చెప్పారు. పోసాని మాట్లాడిందంతా వీడియోల్లో ఉందని... చేసిన తప్పుకు ఆయన తప్పించుకోలేరని అన్నారు. రెడ్ బుక్ ప్రకారం తాము ముందుకెళితే వైసీపీ నేతలు ఎవరూ రోడ్లపై తిరగలేరని చెప్పారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదని అన్నారు. వైసీపీ హయాంలో పోలీస్ శాఖలో రూ. 900 కోట్ల బకాయిలు పెట్టారని... అవన్నీ తాము తీరుస్తున్నామని చెప్పారు. కూటమిలో అంతర్యుద్ధం వచ్చిందని వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపై అనిత స్పందిస్తూ... కూటమిలో అంతర్యుద్ధం లేదని, వైసీపీలో అంతర్యుద్ధం రాకుండా చూసుకోవాలని అన్నారు.

# కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు ప్రవేశాల్లో తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాగా రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి గతేడాది సీఎం శంకుస్థాపన చేశారు. పోలీసుల పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో ఎ స్థాయిస్థాదిగేలా నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

దరఖాస్తులకు అవకాశం:

205-26 విద్యాసంవత్సరానికి 1 నుంచి 5వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ స్కూల్ లో 50 శాతం పోలీస్ కుటుంబాల పిల్లలకు, మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించనున్నారు. అధికార వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. పూర్తి వివరాలకు 90591 96161 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని అధికారులను ఆదేశించారు. క్రీడలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. యూనిఫామ్‌ను పరిశీలిస్తున్న రేవంత్ దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా..యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను తీర్చిదిద్దాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించిన సీఎం.. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫామ్స్ నమూనాలు పరిశీలించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని స్పష్టం చేశారు. క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ముఖ్యమంత్రి.. పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు.. అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

ప్రవేశాలకు దరఖాస్తులు.. రేవంత్ ప్రభుత్వం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. 2025-26 విద్యా సంవత్సరానికి 1 నుంచి 5వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ స్కూల్‌లో 50 శాతం పోలీస్ కుటుంబాల పిల్లలకు, మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించనున్నారు. పూర్తి వివరాలకు 90591 96161 నంబర్‌లో సంప్రదించాలని అధికారులు సూచించారు.

దరఖాస్తు విధానం.. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వెబ్ సైట్ ఓపెన్ చేసిన తర్వాత.. కుడివైపు పైభాగంలో అడ్మిషన్స్ అని ఉంటుంది. దానిపై క్లిక్ చేస్తే.. పేజీ కింద చివర్లో అప్లై అని ఉంటుంది. దాని పక్కన కొన్ని వివరాలు అడుగుతారు. విద్యార్థి పేరు, పేరెంట్స్ పేరు, ఈమెయిల్ ఐడీ, ఫోన్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత సబ్‌మిట్ బటన్‌పై క్లిక్ చేయాలి. ఇలా చేసిన తర్వాత స్కూల్ నిర్వాహకులు టచ్‌లోకి వస్తారు.

మంచిరేవులలో.. తెలంగాణ ప్రభుత్వం ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తుంది. హైదరాబాద్‌లోని రాజ్‌బహదూర్ వెంకటరామిరెడ్డి పోలీస్ అకాడమీలో 2024 పోలీస్ డ్యూటీ మీట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. 2025 విద్యా సంవత్సరం నుండి 1 నుండి 5 తరగతులతో ఈ పాఠశాల ప్రారంభమవుతుంది.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో.. ప్రతి సంవత్సరం ఒక్కో తరగతిని పెంచుకుంటూ.. డిగ్రీ వరకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. పోలీసులు, ఎక్సైజ్, ఫైర్, ఎస్‌పీఎఫ్ ఉద్యోగుల పిల్లలు ఇక్కడ విద్యనభ్యసించనున్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉన్న విద్యను అందరి అందుబాటులోకి తేవడం ద్వారానే.. నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచి సేవలందించే పౌరులను తయారు చేయగలం అని రేవంత్ సంకల్పించారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది.

# ఆశావర్కర్లపై బాబు వరాల జల్లు

మొదటి పేజి తరువాయి




అలాగే ఆశా వర్కర్ల మొదటి 2 ప్రసవాలకు ఇకపై 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇస్తారు. అలాగే ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ చెల్లించాలని నిర్ణయించారు. చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 42,752 మంది (గ్రామాల్లో 37,017, పట్టణాల్లో 5,735) ఆశా కార్యకర్తలు ఉన్నారు. ప్రస్తుతం వారికి నెలకు రూ.10వేల వేతనం చెల్లిస్తుండగా.. సర్వీస్ ముగిసిన తర్వాత గ్రాట్యుటీ కింద రూ.1.5 లక్షలు అందుతుందని అంచనా వేస్తున్నారు.

ప్రసవ సెలవులకు వేతనంతో 180 రోజులు సెలవులు

ఆశా వర్కర్లకు ప్రసవ సెలవులను ప్రాధాన్యంగా తీసుకుని, వారికి 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ నిర్ణయం, మహిళా ఆశా వర్కర్లకు కౌలు చేసే కీలక నిర్ణయంగా భావిస్తున్నారు. సమాజంలో ఆరోగ్య సేవల సరఫరా చేసే మహిళలు ఈ విధమైన సేవలను పొందడం ద్వారా, కుటుంబాలకు కూడా సాయం చేస్తుంది.

ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ చెల్లింపు

ఆశా వర్కర్ల సర్వీస్ పూర్తి అయిన తర్వాత, వారికి గ్రాట్యుటీ చెల్లించడం కూడా ముఖ్యమైంది. ఈ నిర్ణయంతో వారి ఉద్యోగం ముగిసిన తర్వాత వారి శ్రేయస్సుకు మరింత ప్రోత్సాహం కలిగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఈ విధమైన గ్రాట్యుటీ చెల్లింపులు లేకపోవడంతో, వారి పునరుద్ధరణ మరియు స్వీయఆర్థికతకు కూడా సాహాయం చేయబడుతోంది.

సంపూర్ణ సమాచారం

ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 42,752 మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. వీరిలో 37,017 మంది గ్రామాల్లో, 5,735 మంది పట్టణాల్లో సేవలు అందిస్తున్నారు. వారు ప్రస్తుతం నెలకు రూ.10వేల వేతనం పొందుతున్నారు. తద్వారా వారిని ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది.

హమాలీలకు ఛార్జీల పెంపు

రాష్ట్రంలో పౌరసరఫరాల సంస్థలో పనిచేసే హమాలీలకు కూడా ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. పరికరాల లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ఛార్జీలను పెంచారు. ఈ పెంపుదల ద్వారా, హమాలీలకు మరింత ఆదాయం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనితో పాటు, హమాలీల కోసం స్వీట్ ప్యాకెట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఇవి వారిని ప్రోత్సహించే ముఖ్యమైన చర్యలు.

భూగర్భ జలాల వినియోగంపై నిషేధం

రాష్ట్రంలో 300 గ్రామాల్లో భూగర్భ జలాలు అధికంగా వినియోగించబడ్డాయని గుర్తించారు. అందువల్ల, ప్రభుత్వం ఆ ప్రాంతాలలో భూగర్భ జలాల వినియోగంపై నిషేధాన్ని కొనసాగించేందుకు నిర్ణయించింది. ఈ చర్యకు కారణంగా భవిష్యత్తులో జలాభావ పరిస్థితిని నివారించేందుకు మార్గం చూపబడుతుంది.

పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధి

ప్రభుత్వం పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో రోడ్ల అభివృద్ధికి అనుమతిచ్చింది. దీనిలో భాగంగా ఎలమంచిలి-గాజువాక, గాజులమండ్యం-గుడిమల్లం-కాట్రపల్లె-శ్రీసిటీ-తడ రోడ్ల అభివృద్ధి కోసం సాంకేతిక నివేదికలు సిద్ధం చేయడానికి సలహా సంస్థలు నియమించాలని నిర్ణయించారు. రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.2.88 కోట్ల నిధులు కూడా మంజూరు చేయబడింది.

## రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు: కేటీఆర్

హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు దాటినా ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో నీళ్లు, నిధులు, నియామకాల గురించి మాట్లాడుకున్నామని, వాటి సాధన కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికి నీళ్లు తెచ్చుకున్నామని, సాగునీటిని ఇచ్చి వ్యవసాయ విస్తరణ పెంచడం ద్వారా పంట దిగుబడి పెంచామని, లక్షలాది ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలకు కేసీఆర్ సంపూర్ణ న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ధ్వజమెత్తారు.

## రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం : లోకేష్

మొదటి పేజి తరువాయి



6వ తేదీ శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆనందంగా ఉంది.. శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాన్ని అధిష్టించిన పరమ పవిత్ర రోజును పురస్కరించుకుని.. మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 404వ పాదుకా పట్టాభిషేక మహెూత్సవంలో లోకేష్ పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ రాఘవేంద్రస్వామి అని చెప్పారు. రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. వలసలు లేకుండా.. 'కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలి. ఇందుకోసం అహర్నిశలు కృషిచేస్తాం. రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం. వర్షాలు బాగా కురవాలని కోరుకుంటున్నాను. ప్రజలు, దేవుని ఆశీస్సులు మాకు ఉండాలి' అని లోకేష్ ఆకాంక్షించారు. పట్టాభిషేక మహెూత్సవం అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు లోకేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఘన స్వాగతం.. అంతకుముందు ఆలయానికి చేరుకున్న నారా లోకేష్‌కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు. పట్టాభిషేక మహెూత్సవం అనంతరం ఆలయంలో నిర్వహించిన రథోత్సవంలో లోకేష్ పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, అశేష భక్త జనసందోహం మధ్య రథాన్ని లాగారు. శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు.ం

## గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు నిత్యం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నుంచి అందే ప్రతి సేవ కూడా సెల్ ఫోన్ సాయంతో అందించేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగుమందులతో వ్యవసాయంలో ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా పేదల జీవితాల్లో మార్పులు తీసుకువస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. సంపద ఎలా సృష్టించాలనే దానిపై నిత్యం ఆలోచిస్తున్నామని అన్నారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసాల్లోనే 12.9 శాతం వృద్ధి రేటు నమోదు చేశాం. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కలిసి చేసే పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఇక, నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం అని అన్నారు. గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పరిస్థితులు మెరుగుపరుస్తున్నామని... మరో రెండు నెలల్లో రహదారులపై గుంతలు పూడ్చడం పూర్తవుతుందని చెప్పారు.క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయి కానీ.. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు ఎలా తెలుస్తాయి? అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాటు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎన్డీయే కూటమిని గెలిపించారని వెల్లడించారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్రజల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటికెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు పెంచాం, కిడ్నీ, తలసీమియా రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. తీవ్ర వ్యాధులతో కదలలేని వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏటా రూ.33 కోట్లు ఖర్చు చేస్తున్నాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబ సంబంధాలు, విలువలకు మనదేశం ప్రపంచానికే ఆదర్శమని ఆయన వ్యాఖ్యానించారు.ం

## పోసానికి గుండె జబ్బు.. వైద్యుల కీలక ప్రకటన



అమరావతి :: వైసీపీ మాజీ నేత, నటుడు పోసాని కృష్ణమురళికి ఎకో టెస్ట్ అవసరమని రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. విద్వేషాలు, వైషమ్యాల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కేసులో ఆయన రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. అయితే శనివారం మధ్యాహ్న సమయంలో జైలులో పోసాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కీలక సూచనలు చేశారు. పోసాని ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. అయితే ఆయన గుండె జబ్బుతో బాధపడుతున్నట్లు స్పష్టంచేశారు. ప్రస్తుతం పోసానికి ఎకో టెస్ట్ అవసరమని, ఈసీజీ పరీక్షల్లో స్వల్ప తేడాలు ఉన్నామని తెలిపారు. గతంలోనూ పోసాని గుండెకు చికిత్స చేయించుకున్నారని వెల్లడించారు. పోసాని విజ్ఞప్తి మేరకే వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం పోసానికి మెరుగైన చికిత్స అవసరమని చెప్పారు. ఇందుకోసం కడప రిమ్స్‌కు వెళ్లాలని రిఫర్ చేసినట్లు వైద్యులు పేర్కొన్నారు.

# అక్రమ కట్టడాలు తక్షణమే కూల్చివేయాలి. భూ కబ్జాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

రోడ్డుపై అక్రమ నిర్మాణం చేస్తున్న బంగారు శ్రీనుపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి. ఏ.అబ్రహం సిపిఐ జిల్లా నాయకులు.కబ్జాల చెర వీడే వరకు పోరు ఆగదు.కె విజయ రాములు సిపిఐ జిల్లా కార్యదర్శి. కొనసాగుతున్న సిపిఐ వీరవధిక నిరసన.



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు మూడవ రోజు నిరవధిక నిరసన కొనసాగింది. ఈ ఆందోళన శిబిరాన్ని కి రవీందర్ అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు అబ్రహం మాట్లాడుతూ:- ఆత్మకూరు పట్టణంలో 10% భూమి నీ భూకబ్జాదారుల నుండి ప్రభుత్వం గుర్తించి వెలికి తీయాలని అన్నారు. అదేవిధంగా టీఎన్జీవో బిల్డింగ్ పక్కల గల 20 ఫీట్ల రోడ్డు ఆక్రమణకు గురవుతున్నదని అందుకు కారకులైన బంగారు వ్యాపారస్తుడు బంగారు శ్రీను పై వెంటనే పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని అందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్, టి పి ఓ ,లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని భూ కబ్జాలపై మున్సిపల్ శాఖ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ మాట్లాడుతూ మూడు రోజులుగా తాహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష ఏర్పాటు చేసిన నేటి వరకు అధికారులు స్పందించడం లేదని చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఏఐటియూసి బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడుతూ:-బంగారు శ్రీను బాగోతం అవినీతిమయంగా ఉందని రోడ్లు కబ్జా , కబ్రస్తాన్లను భూకబ్జాలకు పాల్పడుతూ ఉంటే ప్రజలు క్షమించరని హెచ్చరించారు సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపునకు కార్మిక సంఘంగా సంపూర్ణ మద్దతిస్తున్నామని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్యని పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు మాట్లాడుతూ భూ కబ్జాల బాగోతం బయటపెట్టి భూకబ్జాదారులక్షర వీడే వరకు పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శ్రీహరి,ఏ భాస్కర్, మోష,ఎన్ ఎఫ్ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీతమ్మ, నిస్సార్, సౌలు , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు లేకుండా ముగిసిన చెరుకు కోతలు కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు

### కృష్ణవేణి చెరుకు రైతు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కే రాజన్న



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఈ ఏడాది చెరుకు కోతల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన కృష్ణవేణి ఫ్యాక్టరీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కే రాజన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది నవంబర్ 20 నుండి ప్రారంభమై ఫిబ్రవరి 19న కోతలు ముగిశాయని తెలిపారు. ఉమ్మడి పాలమూరు నుండి ఒక లక్ష యాభై తొమ్మిది వేల టన్నులు జహీరాబాద్ నుండి ఒక లక్ష ఐదు వేల టన్నులు మొత్తం 2,60,000 టన్నులు ఫ్యాక్టరీ లో గానుగ ఆడినట్టు తెలిపారు. కృష్ణవేణి పరిశ్రమ కు (ఎర్రగొండపాలెం 70 , మహారాష్ట్ర 40, నల్లగొండ కర్ణాటక 30 లేబర్ బంటాలు 10 మిషన్లు),కృష్ణవేణి యజమాని కేఎస్ఎల్ఈడి రవి తో ఫోన్లో మాట్లాడి రైతులకు ఇవ్వాల్సిన చెరుకు డబ్బులు జనవరి 31వ తేదీ వరకు, 03- 3-2025 డబ్బులు వేసి మిగతా డబ్బులు ఫిబ్రవరి 19 వరకు 10 కోట్ల రూపాయలు 10-3-2025 పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. 5,6, సంవత్సరాలుగా కోతల ఇబ్బందులు జరిగిన ఈ సీజన్లో రైతులకు కోతలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కోతలు పూర్తి చేసినందున యాజమాన్యానికి జి ఎం డి జి ఎం కృష్ణవేణి ఫీల్డ్ స్టాఫ్ అందరికీ పేరుపేరునా రైతుల నుండి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. వచ్చే సీజన్2025-26 పరిశ్రమకు తగినంత చెరుకు అభివృద్ధి కొరకు కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీతో త్వరలో పరిశ్రమ దగ్గరికి వచ్చి అందరము కలిసి చెరుకు పంట అభివృద్ధి కొరకు కృషి చేద్దామని ఆయన తమతో అన్నట్లు రాజన్న తెలిపారు.

# బాల్యవివాహాలను నిర్మూలించాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి వారి అదేశాలు మేరకు ఈ రోజు మహిళా దినోత్సవ వారోత్సవాలు లో భాగంగా ఆంధ్ర రత్న హైస్కూల్ బాలికల తో సైకిల్ ర్యాలీ ను నిర్వహించటం జరిగింది. ఈ ర్యాలీ లో భాగంగా ఆడపిల్లల చదువులు కొనసాగించాలని , బాల్యవివాహలను నిర్మూలించాలని స్లొగన్స్ తో వున్న ప్లేకార్డ్స్ ఉపయోగించటం జరిగింది. తదుపరి ఫిబ్రవరి నెలలో ఆడ పిల్ల జన్మించిన గృహము నందు మామిడి మొక్కను నాటి పాపతో పాటు మొక్కను పెంచమని చెప్పటం జరిగింది.పాల్గొన్నవారు సీడీపీఓ ఎం సూచిత్ర హెడ్ మిస్ట్రెస్ ఎం ప్రవీణశివజ్యోతి మున్సిపాలిటీ సూపెర్వైసోర్ మల్లేశ్వరిజి

# పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఆర్డీఓ కేశవ నాయుడు




సింగనమల( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలోని నాగులగుడ్డం తండా గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆర్డీఓ కేశవ నాయుడు పరిశీలించారు. ఈ తనిఖీలో తహసిల్దార్ బ్రహ్మయ్య., ఎంపీడీఓ భాస్కర్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా పింఛన్ల పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో అందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో కార్యక్రమం లో భాగంగా, మహిళా దినోత్సవం యొక్క



నార్పల మండలం( జనం రిపోర్టర్ ) : , కార్యక్రమం గ్రామపంచాయతీలో ని తిక్క స్వామి వీధి 1 అంగన్వాడీ కేంద్రం నందు వారం రోజులపాటు జరిగే మహిళా దినోత్సవం సందర్భంగా మొదటి రోజు బేటీ బచావో బేటి పడావో అన్న నినాదంతో సిడిపిఓ భారతి , కార్యక్రమాన్ని ప్రారంభించారు కేంద్రం నందు మహిళలకు మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను బేటి బచావో బేటి పడావో అనే నినాదం గురించి వివరించారు. ఒక ఆడపిల్ల ను చదివించడమే కాకుండా రక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత ఇది కేవలం తల్లితండ్రులకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆచరించాలి ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల పైన జరిగే అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అలాగే వ్యతిరేకించాలి . ఆడపిల్లలంటే అబలలు కాదు సబలలు అని నిరూపించాలి. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఆవరణలో చెట్లు నాటారు కార్యక్రమంలో సిడిపిఓ భారతి సూపర్వైజర్ సునాలిని ప్రాజెక్టు కోఆర్డినేటర్ లావణ్య అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత తల్లులు మరియు కిషోర్ బాలికలు పాల్గొన్నారు

# పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఆర్డీఓ కేశవ నాయుడు




సింగనమల( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలోని నాగులగుడ్డం తండా గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆర్డీఓ కేశవ నాయుడు పరిశీలించారు. ఈ తనిఖీలో తహసిల్దార్ బ్రహ్మయ్య., ఎంపీడీఓ భాస్కర్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా పింఛన్ల పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో అందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చర్చి పాస్టర్ డేవిడ్ ను పరామర్శించిన నార్పల సత్యనారాయణ రెడ్డి



నార్పల మండల( జనం రిపోర్టర్ ) : కేంద్రంలో పాస్టర్ డేవిడ్ ఇంటి నందు, 26-2-2025, బుధవారం మధ్యాహ్నం చోరీ జరిగినది దొంగలు నాలుగు లక్షల, పదివేల , రూపాయలు ,10 తులాలు బంగారు ఎత్తుకెళ్లారు విషయం తెలుసుకున్న అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి పాస్టర్ డేవిడ్ కుటుంబాన్ని ఓదారుస్తున్న దృశ్యం

# అంగరంగ వైభవముగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము



పెదకాకాని( జనం రిపోర్టర్ ) : శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న భక్తులుబ్రహ్మోత్సవముల చివరి రోజు శ్రీ పుష్పశయ్య అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారుపెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో భాగముగా శు క్రవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనము ఇచ్చినారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహాహారతులు, గం. 9.00 లకు శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు అనంతరము పూర్ణాహుతి, వసంతోత్సవము, త్రిశూల స్నానము, రాత్రి గం.10.30కి ధ్వజావరోహణము తదితర శైవాగమ క్రతువులు దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు పర్యవేక్షణలో నిర్వహించినారు. ఉదయం పెదకాకాని పుర వీధులలో అశ్వ వాహనముపై గ్రామోత్సవము మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో ఏర్పాటు చేసిన హంస వాహనముపై దేవస్థాన ఉత్తర భాగమున గల తటాకము నందు అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహకారముతో నిర్వహించినారు. తెప్పోత్సవము నందు ఆలయ అర్చకస్వాములు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరము శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన తెప్పోత్సవ వేదికపైకి తీసుకు వచ్చి అత్యంత వేడుకుగా శ్రీ స్వామి, అమ్మవార్లను మేళతాళములు, వేదమంత్రాల నడుమ హంస వాహనముపై తెప్పోత్సవము నిర్వహించినారు.



ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పోలీసుశాఖ, అగ్నిమాపకశాఖ, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు తెప్పోత్సవము నందు పాల్గొన్నారు. కోటాలము, కూచిపూడి నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేసినారు. భక్తులకు పులిహోర తదితర ప్రసాదములు భక్తులకు పంపిణీ చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో చివరిరోజు శ్రీ భ్రమరాంబ అమ్మవారు పుష్పశయ్య అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారని, ఉదయం సుప్రభాతసేవ, హారతులు, మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకము, మహానివేదన, ఉదయం గం.10.00 నుండి అర్చక మరియు వేదసదస్యము జరుగునని, సాయంత్రం గం.6.00 నుండి పంచహారతులు, ద్వాథ ప్రదిక్షణములు, పుష్పశయనోత్సవము, ఫలప్రదానములు, దంపతులకు తాంబూలములు, పవళింపు సేవలు జరుగునని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.సం/-గోగినేని లీలాకుమార్ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

# నాటు సారా తయారు చేయడం విక్రయించడం నేరం




రేపల్లె ,( జనం రిపోర్టర్ ) : మన రాష్ట్రములో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న నవోదయం 2.0 కార్యక్రమములో భాగంగా శనివారం అనగా 01.03.2025 తేదిన అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్,ఒంగోలు %ఖ% విజయ ఆద్వర్యములో స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తో కలిసి దిండి పంచాయతి పరిధిలో గల పరిశావారిపాలెం మరియు నిజాంపట్నం గ్రామాలలో ర్యాలి నిర్వహించి అవగాహన సదస్సులు ఏర్పాటుచేసారు . ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ నాటుసారాయి అపరిశుభ్రంగా ,అశాస్త్రీయ (నాటు) పద్దతిలో తయారు చేయడం వల్ల నాటుసారాయి నందు ఎక్కువ మోతాదులో విషపూరిత రసాయనాలు ఉండి ,తాగువారి ఆరోగ్యం క్రమముగా క్షిణి%శీ%చి వారితో పాటు వారి కుటుంబాలు ఆర్ధికంగా ,సామాజికంగా దెబ్బతింటాయి అని నాటుసారాయి అమ్ముట ,తయారు చేయుట ,రవాణా చేయుట మరియు కలిగి ఉండుట చట్టరీత్య నేరము అని ఈ నేరము చేసినవారికి 8 స%శీ%!! లు జైలు శిక్షతో పాటు 5 లక్షల రూపాయల జరిమానా విధించబడుతుంది అని తెలిపారు .మనమందరం చేయి చేయి కలిపి మన గ్రామాన్నిసారాయి రహిత గ్రామంగా మార్చుకుందామని అందరి చేత వాగ్దానం చేయించారు సారాయి తయరీ ,రవాణా ,అమ్మకం మరియు ముడి పదార్థాల అమ్మకాల గురించి మీకు తెలిసిన సమాచారమును ఈ క్రింది నెంబర్లకు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా తెలియ పరిచి నాటుసారాయి మరియు అక్రమ మద్యాన్ని అరికట్టుటకు సహకరిస్తారని ఆశిస్తున్నాను . సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇస్తున్నాము అని తెలిపారు. ఈ సదస్సులో నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు . సమాచారం తెలుపవలసిన ఫోన్ నెంబర్లు జారీ చేసిన వారు9490455599 9440902477 స్టేషన్ హౌస్ ఆఫీసర్ 14405 ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పై నంబర్లకు సమాచారం అందించాలని కోరారు

# స్నేహితుని కుటుంబానికి ఆపన్న హస్తం




చొప్పదండి,( జనం రిపోర్టర్ ) : చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గుర్రం దేవేందర్ రెడ్డి గత కొద్ది రోజుల కిందట గుండెపోటుతో మృతిచెందగా ఆయన స్నేహితులు ఆ కుటుంబానికి ఆపనాస్తం అందించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న బాల్య స్నేహితులు ఆ కుటుంబానికి ఆపనాస్తం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ మేరకు గుర్రం దేవేందర్ రెడ్డి పదవ తరగతి బాల్యమిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆయనకు ఇద్దరు కూతుర్లు ఉండడంతో ఆ కుటుంబానికి 41 వేల నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు భవిష్యత్తులో కూడా తమ మిత్రులందరము అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ ఆర్నకొండ రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి దేశాయిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మునిగాల సాయి కృష్ణ న్యాయవాది మునిగాలశంకరయ్య ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి పంతంగి పర్షయ్యగుర్రం పద్మా రెడ్డి తెలుగు భాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు సంబోజిశేఖర్ పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

# మార్చి 15 లోపు బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి....

### విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...




రామగుండం:( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 01. జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90% మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10% బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34% ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1% లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72% నుంచి 80% పెంచడం పై అధికారులు



దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ, డైరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీ- హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని, ముత్తరం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మోడల్ వార్డులను తయారు చేయాలి......

### పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం:( జనం రిపోర్టర్ ) : . విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియం లో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...తెలంగాణ మున్సిపల్ చట్టం పై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర




గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని, పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని, వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంతానికి... జన్మదిన శుభాకాంక్షలు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్ రావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకుల కేక్ ను కత్తిరించి పంతాని మురళీధర రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి పార్టీలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన మురళీధరరావు మంచి ఆరోగ్యంతో, భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని, ప్రజాసేవకు అంకితం కావాలని కోరారు. ఈ మేరక పంతానికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు టీ మల్లికార్జునరావు, సుబ్రమణ్యం, హు ధర్మ తేజ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, పంతగాని ప్రేమలత చార్లెస్, జీవి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం.....

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం:( జనం రిపోర్టర్ ) : టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ప్రారంభించినటువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు.వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం సి ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ ,టాలీ ,జిఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్ చదువుతున్న లేదా, పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్ లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ తెలిపారు . ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ఉత్తమ ఫలితాలు సాధించండి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ఆత్మవిశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని నల్లూరుపాలెం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని నల్లూరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయం అదించాలని లక్ష్యంతో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందిస్తున్నామన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పార్టీ అంశాలపై పట్టు సాధించాలని తెలిపారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత మరింత మంది పేద విద్యార్థులకు సాయం అందించే స్థితిలో ప్రతి విద్యార్థి ఉండాలని కోరారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యాశాఖ కార్యాచరణ అమలు చేస్తోందని చెప్పారు. ఒత్తిడి, భయం లేకుండా సునిశిత పరిశీలన, ఆత్మవిశ్వాసంతో సిద్ధమైతే అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, కే ప్రభాకర్ రావు, నిరంజన్, కుమారి, ప్రవీణ్, కాటూరి శ్యామ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా ఆవుల రమేష్ ఎన్నిక



చొప్పదండ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కుల సంఘం ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థుల పోటీ చేయగా సంఘ సభ్యుల మద్దతు,11 ఓట్ల మెజారిటీతో ఆవుల రమేష్ గెలుపొందడం జరిగింది.కార్యక్రమం లో గెలుపొందిన ఆవుల రమేష్ ని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ....సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ,అలాగే నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

## మార్చి 2న నిర్వహించే శ్రీ అష్టలక్ష్మి యాగం భూమి పూజకి సర్వం సిద్ధం

### గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి.



అల్లూరి సీతారామరాజు జిల్లా ( జనం రిపోర్టర్ ) : ఎటపాక మండలం శ్రీ సీతారాముల వారు నడయాడిన ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు నిర్వహించే ఆశ్రమంలో స్థలంలో రేపు అనగా మార్చి 2 ఆదివారం ఉదయం 9:15 నిమిషాలకు శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు, శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే ఆశ్రమ స్థలములో 108 మంది జంటలతో నాగలి తో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో , పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు, శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ ,, నక్కా భాస్కరరావు, ( రిటైర్డ్ డి ఈ పంచాయతీరాజ్ ) గాదె మాధవరెడ్డి ( పట్టణ సంఘ సేవకులు) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పుట్టి రమేష్ ( తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ) ఎడ్ల లక్ష్మణరావు ఎడ్ల బాలాజీ ప్రతాప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

## విద్యార్థులకు పోలీస్ స్టేషన్పై అవగాహన కార్యక్రమం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశముల మేరకు రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేపల్లె పోలీసు స్టేషన్ సీఐ మల్లిఖార్జునరావు రేపల్లె పట్టణము లోనీ రెండవ వార్డ్ లో ఉన్న గురుకుల పాఠశాల లో మెడికల్ క్యాంప్ నిర్వహించినారు. కార్యక్రమములో డాక్టర్ లీలా కృష్ణ కుమారి , డాక్టర్స్ వీరేశలింగం శివన్నారాయణ , స్టాఫ్ నర్స్, ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్యంగా ఉన్నవారికి మందులు ఉచితముగా పంపిణీ చేసినారు. ఆరోగ్య ఉండడానికి సలహా లు సూచనలు చేసినారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించినారు... అనంతరం విద్యార్థులను రేపల్లె పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేసుకోవాలి అని సూచించారు. పోలీస్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఎస్సై రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు

## : చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ (జనం రిపోర్టర్) :న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ.ఎస్పీ ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాల్ని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని, రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని త్వరలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయని కావున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు, షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్, ఏ.ఎస్పీ చేతన్, మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ ప్రధానం.



పొన్నూరు (జనం రిపోర్టర్) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ విభాగంలోని సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గాదె వీరభద్రాచారికి తమ యూనివర్సిటీ ఈఈఈ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈయన "డెవలప్‌మెంట్ ఆఫ్ లీస్ట్ స్క్వేర్స్ రెగ్రేషన్ బేస్డ్ ఏఎల్‌వో టెక్నిక్ ఫర్ ద బెస్ట్ ఆప్టిమల్ సొల్యూషన్ ఆఫ్ ఓఆర్‌పీడీ అండ్ ఈఎల్‌డీ ప్రాబ్లమ్స్ ఇన్ పవర్ సిస్టమ్స్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేసారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లోని ప్రొఫెసర్ మెర్సి రోసలీనా గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం ఎస్‌సీఐ2, స్కోపస్ జర్నల్స్1, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లు 2 ప్రచురించారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టాపొందిన గాదే వీరభద్రాచారిను విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## కరాటే లో సెయింట్ థామస్ విద్యార్థుల ప్రతిభ.




పొన్నూరు(జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు కరాటే లో ప్రతిభ ఇటీవల చిలకలూరిపేట లో జరిగిన ఆల్ ఇండియా కరాటే-డో ఛాంపియన్షిప్ - 2025లో పాల్గొని విజయాలు సాధించారు. ఎల్.కె. ఫునకోషి షోటోకన్ కరాటే-డో అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రత్యేక పురస్కారాలు సాధించారని ప్రిన్సిపల్ రోజ్ థామస్ శనివారం మీడియాకు తెలిపారు.పురస్కార విజేతలుసౌమ్య 1వ బహుమతి (ఛాంపియన్ ట్రోఫీ), లిలి సరణ్య 2వ బహుమతి (రన్నర్-అప్ అవార్డు), ప్రియాంక 3వ బహుమతి (అచీవ్మెంట్ ట్రోఫీ), ఫర్హాన్ 3వ బహుమతి (అచీవ్మెంట్ ట్రోఫీ), రయ్యాన్ 3వ బహుమతి (అచీవ్మెంట్ ట్రోఫీ), జానవి 3వ బహుమతి (అచీవ్మెంట్ ట్రోఫీ). దక్కించుకున్నారు. ఈ పురస్కారాలు వారి కష్టపడిన శ్రమకు మా కరాటే శిక్షకులు ఉమా మహేశ్వర రావు మార్గదర్శకత్వానికి నిదర్శనం అని ప్రిన్సిపాల్ రోజ్ థామస్ తెలిపారు.సెయింట్ థామస్ స్కూల్ లో, మేము విద్యాపరమైన అనుబంధ ప్రతిభలను ప్రోత్సహిస్తామని ఈ విజయాలు మా విద్యార్థుల సాధికారతను ప్రతిబింబిస్తున్నాయి."ఛాంపియన్షిప్ గురించిఆల్ ఇండియా కరాటే-డో ఛాంపియన్షిప్ కటా, కుమితే, యుద్ధకళల దర్శనంతో సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఈ సంవత్సరం సాంప్రదాయం క్రీడా ధోరణిని నొక్కిచెప్పింది. ఈ సందర్భంగా, పోటీదారుల ప్రయత్నాలను గౌరవించడానికి ప్రత్యేక పురస్కారాలు అందజేయబడ్డాయి. పలువురు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## ఎన్ఆర్ఇజిఎస్ పనులను వేగవంతం చేయాలి

## పామ్ పాండ్లు ఏర్పాటుకు మెట్లు చర్యలు చేపట్టాలి




రేపల్లె (జనం రిపోర్టర్) :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో శోభారాణి తెలిపారు శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నారైజిఎస్ మేట్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాంపాండ్లను ఏర్పాటు చేసేందుకు మెట్లు చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవికాలం ప్రారంభమైన సందర్భంగా అన్ని గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పనులు వేగవంతం చేసేందుకు పనితనాలను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు అత్యధికమంది జాబ్ హొల్డర్లు వచ్చేలా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాభివృద్ధికి పాల్పడాలని సూచించారు. మెట్ల పనితీరు బాగాలేదని ఎవరికివారు వారి పనితీరును మెరుగు పర్చుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు లేని పక్షంలో ఉన్నతాధికారులకు పనితీరుపై నివేదిక అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ప్రతిరోజు ఎన్ఆర్ ఈజీఎస్ పనులకు జాబ్ హొల్డర్లను అధికంగా పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె తెలియజేశారు

## అభిమానం చాటుకున్న విద్యార్థి బండారు నిహాల్..

## స్పెషల్ ఎట్రాక్షన్ గా బర్త్డే కేక్...



అశ్వారావుపేట, (జనం రిపోర్టర్) :టాలీవుడ్ నటుడు పుష్ప -2 తో రికార్డు సృష్టించిన అల్లు అర్జున్ కు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్న విషయం తెలిసిందే. చిన్నాపెద్దా తేడా లేకుండా ఆయన్ని అందరూ అభిమానిస్తుంటారు. తాజాగా అశ్వారావుపేట మండలానికి చెందిన లెర్న్ ఫర్ లైఫ్ స్కూల్ (%వాఘతీఅ టశీతీ శ్రీఱటవ ంఎష్ట్రశీశీశ్రీ%) లో 4 వ తరగతి చదువుతున్న 9 సంవత్సరముల బండారు నిహాల్ తన




పుట్టినరోజు సందర్భంగా 5 కేజీ ల కేక్ పై తన ఫోటోతో పాటు అల్లుఅర్జున్ ఫోటో పెట్టించి అభిమానాన్ని చాటుకున్నాడు.అల్లు అర్జున్ ఫోటోతో ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ వారి స్వగృహం లో స్నేహితులు ముందు కట్ చేసి పంచారు. ఈ కేక్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులకు, బండారు నిహాల్ అభినందనలు తెలియజేసారు. తమ స్నేహితుల మధ్యన జన్మదిన వేడుకలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం - 02 -మార్చి-2024

# మండలంలో 4,12,66,000కోట్లు పెన్షన్లు



రేపల్లె ,(జనం రిపోర్టర్) :మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్లు 4 కోట్ల 12 లక్షల 66 వేల రూపాయలు ప్రతి నెల పంపిణీ జరుగుతుందని ఎంపీడీవో శోభారాణి శనివారం తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెన్షన్లను ఈ నెల నుండి ఉదయం ఏడు గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తాను గుడికాయలంక బేతపూడి చాటర్ గడ్డ నల్లూరి పాలెం లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఎంపీడీవో తెలియజేశారు . పనుల రోజుల కారణంగా మహిళలు ఉదయం ఆరు గంటలకే పనులకు వెళ్లడంతో పెన్షన్ల పంపిణీ కొంత ఆలస్యం అవుతుందని సాయంత్రం లోపు 95% పెన్షన్ల పంపిణీ జరుగుతుందని ఎంపీడీవో తెలియజేశారు

# ఘనంగా పీరానే పీర్ గౌస్ అజాం దస్తగీర్ ఆల్ మదద్ జన్మదిన వేడుకలు




పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం ఐదవ వార్డు మార్కెట్ జండా చెట్టు వద్ద పీరానే పీర్ గౌస్ అజాం దస్తగీర్ ఆల్ మదద్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జండా చెట్టు భక్తుడు జైనుల్లా ,భక్తులు కలిసి ఉదయాన్నే స్నానమాచరించి ప్రత్యేక పూజలు చేశారు. పిరానే పీర్ గౌస్ ఆజామ్ దస్తగిర్ అనుగ్రహం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్ధనలు చేశారు. అనంతరం ఆయన జన్మదిన వేడుకలు పురస్కరించుకుని స్వీట్లు పంపిణీ చేశారు.

# మాదిగ అమరవీరు లకు ఘన నివాళులు



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : ఈరోజు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ పురస్కార్ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో స్థాపించబడినటువంటి ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినం మార్చి 1న ప్రతి సంవత్సరం నియమించడం జరుగుతుంది అందులో భాగంగానే ఈరోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద మాదిగ అమరవీరుల సంస్కరణ సభను నిర్వహించడం జరిగింది వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ,ఆరేపల్లి పవన్ మాదిగ, మేకల రమేష్ మాదిగ, దుర్గాప్రసాద్ మాదిగ, సాంబరావు సూర్యం తదితరులు పాల్గొన్నారు

# : "మేము సైతం పొదిలి శ్రీ వెంకయ్య స్వామి గుడి తరఫున ప్రతి శనివారం అన్నదానం"



పొదిలి (జనం రిపోర్టర్) :పొదిలి: దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మేము సైతం" కార్యక్రమం రోజురోజుకు మరింత ప్రభావవంతంగా మారుతోంది. వివాహాది శుభకార్యాలయాల్లో మిగిలిన భోజనాన్ని సేకరించి నిరుపేదలకు మరియు దివ్యాంగులకు పంపిణీ చేస్తూ, ఆహారాన్ని వృధా కాకుండా ఉపయోగించేందుకు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని గమనించిన పొదిలి శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు, భోజనం మిగిలితేనే కాదు, ప్రతి శనివారం తమ గుడి తరఫున నిరుపేదలకు భోజనం అందజేస్తామని ముందుకు వచ్చారు.ఈరోజు శనివారం, ఎప్పటిలాగే శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ కు భోజనం అందజేశారు. ఆ భోజనాన్ని భద్రపరిచిన అనంతరం, పొదిలి కాలేజీ రోడ్డులోని కొన్ని ప్రాంతాల్లో నిరుపేదలకు పంపిణీ చేశారు.ఈ భోజనం అందుకున్న నిరుపేదలు, "భోజనం అందించిన గుడి నిర్వాహకులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలి" అంటూ హృదయపూర్వకంగా దీవించారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, శ్రీను, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిగా బడ్జెట్:- కందుల వేణు వర్ధన్



పొన్నూరు (జనం రిపోర్టర్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. శనివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అద్భుతమైన బడ్జెట్ అందించిందన్నారు. కూటమి ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ కేటాయింపులు చేసి స్వర్ణాంధ్ర నిర్మాణానికి ప్రభుత్వం బాటలు వేసిందన్నారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్, దీపం పథకం,అన్నదాత సుఖీభవ పాటు పలు రంగాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ఉంది. ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కోణిదెల పవన్ కళ్యాణ్ కు కందుల వేణు వర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల అభివృద్ధి తెదేపా తోనే వైస్ సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు..



నార్పల మండలం(జనం రిపోర్టర్) : బొందలవాడ గ్రామంలో గ్రామంలో కొత్తగా స్పౌస్ పెన్షన్ ను వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ భర్త చనిపోయిన నెలరోజుల్లోపే పౌల్ పెన్షన్ పేరుతో కొత్తగా పెన్షన్ మంజూరు చేశారు. స్పోస్ పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అందించడంలో చంద్రబాబు నాయుడు గారి మానవత్వం మరొకసారి నిరూపించారు. పెన్షన్ తీసుకుంటున్న వితంతువు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.పెన్షన్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే 4000 రూపాయలు ఇస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శంషాద్ బేగం, డిజిటల్ అసిస్టెంట్ అనిల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీల్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సునీత పాల్గొన్నారు.

# అంజుమాన్ అధ్యక్షుడు మక్బూల్ బేగ్ ను సన్మానించిన డఫ్ పేట యూత్.



పొన్నూరు(జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం అంజుమన్ కమిటీ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన న్యాయవాది మక్బుల్ బేగ్ ను శనివారం డఫ్ పేట యూత్ ఘనంగా సన్మానించారు.యూత్ అధ్యక్షుడు మునీర్ పొన్నూరు శ్రేణులతో కలిసి దుశ్శాలువా గజ పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అంజుమాన్ కమిటీ ద్వారా పేదలకు సహాయం అందలించడంతోపాటు కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని డఫ్ పేట యూత్ మునీర్ కోరారు.

# అంజుమాన్ అధ్యక్షుడు మక్బూల్ బేగ్ కు శుభాకాంక్షలు తెలిపిన సమీర్.



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం అంజుమన్ కమిటీ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన న్యాయవాది మక్బుల్ బేగ్ ను శనివారం షేక్ సమీర్ కార్యాలయంలో కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అంజుమాన్ కమిటీ ద్వారా పేదలకు సహాయం అందలించడంతోపాటు కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని సమీర్ కోరారు

# సామాజిక పింఛన్ల పంపిణీని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ



శింగనమల నియోజకవర్గం /నార్పల /(జనం రిపోర్టర్) :నార్పల మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల వ్యాప్తంగా జరుగుతున్న పింఛన్ల పంపిణీని ఆర్డిఓ కేశవ నాయుడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ పంపిణీ ఎలా జరుగుతుందని, పింఛన్ పంపిణీ లో ఏ సాంకేతిక సమస్య రాకుండా సజావుగా సాగుతుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు తీసుకుంటున్న వారికి నిర్ణీత సమయంలోనే పింఛన్లు ఇవ్వాలని, వారితో ఏ ఒక్కరూ కూడా అమర్యాదగా ప్రవర్తించకూడదని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో ఆర్డిఓ వెంట మండల ప్రత్యేక అధికారి రామ సుబ్బారెడ్డి, ఎంపీడీవో గంగావతి, తహసీల్దార్ అరుణ కుమారి, వెలుగు ఏపిఎం తిప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9వ తేదీ శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి దేవాలయ పున ప్రతిష్టా కార్యక్రమం

## ఈనెల 7వ తేదీ ధ్వజస్తంభం నవగ్రహాలు స్వామివారి విగ్రహానికి గ్రామోత్సవం




రేపల్లె ,(జనం రిపోర్టర్) :పట్టణంలో ఆరో వార్డులో శ్రీ సిద్ధివిగ్నేశ్వర స్వామి దేవస్థానం పునప్రతిష్ట కార్యక్రమం ఈనెల తొమ్మిదో తేదీన నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. శనివారం కమిటీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల ఏడో తేదీ న. స్వామి వారి విగ్రహం నవగ్రహాలు ధ్వజస్తంభం లకు నగరోత్సవం నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. 9వ తేదీన శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి దేవాలయ పునప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ప్రతిష్టా కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలియజేశారు. ఈ దేవాలయం 1952లో జోరి గె బంగారయ్య నిర్మించారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు ప్రతిష్ట మహోత్సవానికి. అన్న ప్రసాద వితరణకు దాతలు ఉంటే కమిటీ సభ్యులను సంప్రదించాలని వారు తెలియజేశారు

# మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్




హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది 10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న వరంగల్మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది గాను మరియు దానికి కృషి చేసి కష్టపడి సాధించిన మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్యకి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకి మన హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మండల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, 66 వ డివిజన్ ప్రెసిడెంట్ కిరణ్, తోకల లక్ష్మారెడ్డి/వెంకటస్వామి,పుల్ల రవి,గొర్రె కిరణ్,జన్ను రవి,మూల తిరుపతి,మదన్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,నరేష్,ఆనంద్,సంతోష్, చరణ్ తేజ,స్వాతి,రమేష్/గంగాధర్,నరసింహులు, అనిల్,యుగేందర్,సురేష్, తదితరుల పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్) :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ప్రగతి నగర్ పరిధిలోని శిల్ప పారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పలు కాలనీ అభివృద్ధి కొరకు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారిని కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు .

# గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



(జనం రిపోర్టర్) :బొల్లారం మున్సిపల్ పరిధిలోని "శ్రీ శక్తి ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్"కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా కృష్ణారావు అనే కార్మికుడు పని చేయడం జరుగుతుంది.. కార్మికుడు ఆ కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదశవత్తు గుండెపోటు రావడం తో అక్కడి కంపెనీ యజమాన్యం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించడం జరిగింది.. కృష్ణారావు కుటుంబ సభ్యులు ఒకటే సారి షాక్ గురై అతని భార్య పిల్లలు కుటుంబ సభ్యులందరూ గుండె పగిలేలా బాధపడడం జరిగింది.. కంపెనీ యాజమాన్యం కృష్ణారావు అనే కార్మికునీ కుటుంబానికి తగ్గిన న్యాయం చేయకపోవడంతో, కార్మికులకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్,కు స్థానికంగా ఉన్న నాయకులను ఆశ్రయించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవి సింగ్, స్థానిక బిజెపి నాయకుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మాజీ చైర్మన్ నవీన్ రెడ్డి, తో కలిసి మేనేజ్ మెంట్ తో మాట్లాడి చనిపోయిన కార్మికుని కుటుంబానికి తగిన న్యాయం జరగాలని వాళ్ళ కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇప్పించాలని పలుమార్లు యజమాన్యంతో చర్చించి, 9.00000/- లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.. మరణించిన కార్మికుడు కృష్ణారావు కుటుంబ సభ్యులు మాకు న్యాయం చేసిన మీ పెద్దలందరికీ మా కుటుంబ సభ్యుల తరపున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ వాగ్దేవి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల్ కార్యక్రమం




బొల్లారం(జనం రిపోర్టర్) : శ్రీ వాగ్దేవి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తొమ్మిదో తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాంగణం అందంగా అలంకరించారు. మొదట ఉపాధ్యాయులు మరియు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, ఉపాధ్యాయులు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు విద్యార్థులకు భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.తర్వాత, విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాలలో గడిపిన స్మృతులను గుర్తుచేసుకుంటూ తమ సహచరులతో కలిసి ఆనందంగా గడిపిన రోజులను తలచుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ భావోద్వేగంగా ప్రసంగించారు. కార్యక్రమాన్ని మరింత రంజింపజేసేందుకు విద్యార్థులు పాటలు పాడి, నృత్య ప్రదర్శనలు చేశారు, ఉల్లాసభరితమైన ఆటలు, క్విజ్‌లు కూడా జరిగాయి. చివరగా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఈ ఫేర్వెల్ పార్టీ విద్యార్థులకు జీవితాంతం గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలుగా నిలిచిపోతుందని,ప్రతి ఒక్కరూ ఆనందంగా, హృదయపూర్వకంగా వీడ్కోలు చెప్పుకుని, భవిష్యత్తుకు మంచి ఆశయాలను నిర్దేశించుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కసుకర్రులో బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం..




గుంటూరు జిల్లా (జనం రిపోర్టర్) :పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం సెక్టార్ సూపర్వైజర్ శేషమ్మ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేషమ్మ ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అలానే బాలిక అక్రమ రవాణా అరికట్టాలని అవగాహన కల్పించారు. ప్రతి ఆడపిల్లకు విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలకు చిన్నారులను పంపి ప్రభుత్వం అందించే పథకాలను



సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు .అనంతరం పర్యావరణ రక్షణకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలు అస్మతున్నీసా , అంగన్వాడి కార్యకర్తలు కళ్యాణి, ప్రసన్న ,తల్లిదండ్రులు ,చిన్నారులు పాల్గొన్నారు.

## భర్త మరణిస్తే భార్యాకు వెంటనే పింఛన్



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శాంతినగర్లో ఇటీవల వృద్ధాప్య పింఛన్ దారుడు నంబారి అప్పారావు మరణించాడు భర్త మరణిస్తే తక్షణం భార్యాకు పింఛన్లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం వాగ్దానాల్లో భాగంగా శనివారం అప్పారావు భార్యా లక్ష్మీ కి ఎన్టీఆర్ భోరోసా పింఛన్ అందజేశారు ఈ సందర్భంగా బూత్ ఇంచార్జీ అద్దేపల్లి చిన్నారావు మాట్లాడుతూ భర్త మరణిస్తే భార్యాకు వెంటనే పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగా ఆమె కు పింఛన్ అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్నారావు, సచివాలయం సిబ్బంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు

## : తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో జాతీయ సైన్స్ డే సెలబ్రేషన్స్ డి ప్రభాకర ఆచారి



(జనం రిపోర్టర్) :విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను మరియు విక్షిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్లో గ్లోబల్ లీడర్షిప్ కోసం భారతీయ యువతను శక్తివంతం చేయడంలో సైన్స్ పాత్ర కీలకము అని ముఖ్య అతిథి,కిట్స్ వరంగల్లోని కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ప్రభాకర చారి సగర్వంగా వెల్లడితెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ టిజిఆర్ఎస్ యర్రగట్టుగుట్ట సమీపంలోని హసన్పర్తిలో జాతీయ సైన్స్ దినోత్సవం ఎన్ ఎస్ డి నిర్వహించిందని ప్రిన్సిపాల్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరియు ఎన్ ఎక్స్ కార్నర్ స్మార్ట్ లాబొరేటరీ ఎస్ టి ఈ ఎంల్యాబ్ ను ముఖ్య అతిథి, కిట్స్ వరంగల్లోని కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు జె వి వి తెలంగాణ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు డాక్టర్ డి. ప్రభాకర చారి ప్రారంభించారు, ప్రత్యేక అతిథి మరియు రాష్ట్ర సమన్వయకర్త స్మైల్ ఫౌండేషన్ డాక్టర్ అజీజుద్దీన్ ఫైజాన్, గౌరవ అతిథి, ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీనివాస్ రావు మరియు టీజీర్స్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి,కిట్స్ వరంగల్లోని కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు జెవివి తెలంగాణ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ డి. ప్రభాకర చారి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను మరియు విక్షిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్లో గ్లోబల్ లీడర్షిప్ కోసం భారతీయ యువతను శక్తివంతం చేయడంలో ఎన్ ఎస్ డి -2025 యొక్క ఇతివృత్తాన్ని హైలైట్ చేశారు. ఇది వివిధ శాస్త్రీయ మరియు సాంకేతిక రంగాలలో ఆవిష్కరణల కోసం యువ మనస్సులను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది. ఈ కార్యక్రమం మూఢనమ్మకాలను నిర్మూలించడానికి రోజువారీ జీవితంలో సైన్స్ పాత్ర గురించి అవగాహనను ప్రేరేపిస్తుంది. స్థిరమైన భవిష్యత్తు కోసం సైన్స్ మరియు



టెక్నాలజీలో ఒక సమగ్ర విధానం కూడా వివరించారు.ఆయన ఇటీవలి కొన్ని డిజిటల్ టెక్నాలజీలను మరియు అయాన్ పొటెన్షియోమెట్రీ అనువర్తనాలను, తాగునీటిని మరియు కలుషిత నీటిని పరీక్షించడానికి ఎలక్ట్రోడ్ పద్ధతులను వివరించారు.భౌతిక, రసాయన మరియు జీవ విశ్వం మరియు సంభవించే విషయాల గురించి జ్ఞాన వ్యవస్థ సైన్స్ అని ఆయన తేల్చిచెప్పారు. సైన్స్ మన జీవితం మరియు ఆవిష్కరణ టెక్నాలజీ మన భవిష్యత్తు అని తెలిపి ముగించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథి మరియు రాష్ట్ర సమన్వయకర్త స్మైల్ ఫౌండేషన్, డాక్టర్ అజీజుద్దీన్ ఫైజాన్ మాట్లాడుతూ, స్మైల్ ఫౌండేషన్ తన మిషన్ ఎడ్యుకేషన్ ర్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లాలోని %u+=ూ% హసన్పార్టీ బాలికల పాఠశాలలో స్టమ్ ల్యాబ్ను స్థాపించిందని అన్నారు. నిస్ట కార్నర్ ల్యాబ్లో మేము స్మార్ట్ టీవీ, ల్యాప్టాప్, ఇన్వర్టర్, స్టగ్ థీమ్ వాల్పేపర్లు, స్టమ్ కిట్లు మరియు స్టమ్ కంటెంట్ను అందించాము ప్రిన్సిపాల్ శ్రీ. కె. అశోక రెడ్డి ప్రకారం, టిజిఆర్ఎస్ ప్రాంగణంలో డైనమిక్ ఉపాధ్యాయుల సహాయంతో మా విద్యార్థులు రూపొందించిన, తయారుచేసిన మరియు ప్రదర్శించిన 100 పై సైన్స్ ఎగ్జిబిట్లను ఉంచారు. ఎన్ఎక్స్ కార్నర్ స్మార్ట్ ల్యాబ్లో అందించిన సౌకర్యాలను ఉపయోగించి వినూత్న ఆలోచనలు, నమూనాలతో ముందుకు రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. “మీ సంతకం ఆటోగ్రాఫ్గా మారితేనే విజయం” సాధించినట్లు అని బల్ల గుద్దినట్లు తెలిపి ముగించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి, కెఐటిఎస్ వరంగల్లోని ఫిజికల్ సైన్సెస్ విభాగం, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ప్రభాకర చారి, గౌరవ అతిథి, ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీనివాస్ రావు, డాక్టర్ అజీజుద్దీన్ ఫైజాన్ స్టేట్ కోఆర్డినేటర్ స్మైల్ ఫౌండేషన్ స్మైల్ ఫౌండేషన్ నుండి శశిధర్, శ్రావణ్, పావని, రుచిత మరియు మునీందర్, సిబ్బంది మరియు 150 మందికి పైగా విద్యార్థులు తమ వినూత్న సైన్స్ ప్రదర్శనలతో ఎన్ ఎస్ డి -2025 ఈవెంట్ యొక్క గొప్ప కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైకాలజిస్టులకు నైపుణ్యాభివృద్ధి కోసం నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 01. సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధి కోసం ఈనెల 10 నుండి 13వ. తేదీ వరకు నాలుగు రోజులపాటు శిక్షణాకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్, రాష్ట్ర నాయకులు మేజిక్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు. సంఘ సభ్యుల నైపుణ్యాల పెంపుదలకుగాను నిరంతరంగా శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్ లో ఈ నెల 10 నుండి 13వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ‘ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (శిక్షకులకు శిక్షణ)’ నిర్వహిస్తున్నామన్నారు. నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణకు ఉభయ తెలుగు రాష్ట్రాల సైకాలజిస్టులు, శిక్షకులు కావాలనుకునే వారు హాజరు కావచ్చన్నారు. శిక్షకులకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం, వైఖరులతో సన్నద్ధం చేయడం, ప్రభావవంతమైన శిక్షణలు అందించేలా తయారు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ నాలుగు రోజుల శిక్షణలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వం, జట్టు నిర్మాణం, ప్రేరణ, నిర్ణయం తీసుకోవడం, సృజనాత్మకత, శిక్షకుడి ముందస్తు సంసిద్ధత, అర్హతలు, ప్రశ్నించే పద్ధతులు, శిక్షకుడి పాత్ర-బాధ్యత, పాఠ్య ప్రణాళిక-ప్రదర్శన, ప్రణాళిక తయారీ, ట్రైనింగ్ ఎయిడ్స్, ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ తదితర అంశాలలో శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా స్వీయ అవగాహన పెంపొందించుకోవడం, వ్యక్తిగత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులే కాకుండా నాన్-సైకాలజిస్టులు, శిక్షకులుగా ఎదగాలనుకునే ఉత్సాహవంతులు, ప్రొఫెషనల్స్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వీయ అభివృద్ధి చెందాలనుకునే వారు హాజరు కావచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9533660938 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## కూలి డబ్బులు ఎప్పుడు పడతాయి?



శింగనమల నియోజకవర్గం/(జనం రిపోర్టర్) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు పనులకు వెళ్లి వచ్చే కూలి డబ్బు ద్వారా తమ కుటుంబాన్ని నడపవచ్చని ఎంతగానో ఆశపడ్డాడు. కానీ కూలీల ఆశలకు కూటమి ప్రభుత్వం అడియాసలు చేసింది. ఉపాధి హామీ పనికి వెళుతున్న కూలీలకు ఎప్పటి వరకు ఏడు వారాల నుంచి కూలి డబ్బులు రావడం లేదని తెలుసుకొని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు యస్. సూరి చెర్లోపల్లి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. కూలీలకి కూలి డబ్బులు పడడం లేదని, అదే విధంగా కూలీలకు త్రాగునీరు, మజ్జిగ మరియు అత్యవసర ప్రథమ చికిత్స కిట్టు ఏర్పాటు



చేయాలని, కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే కూలీల పక్షాన కూలీలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి లేదనుకోకుండా గ్రామాల్లో పనులు కల్పించాలని, ఆఫీసుల చుట్టూ తిరిగినా కూడా అధికారులు స్పందించకపోవడం చాలా దారుణమని దీనిని వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ప్రస్తుత రోజులలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో పనులు కల్పించి పనికి తగ్గ వేతనం రోజుకి 300 రూపాయలు ఇవ్వాలని తెలిపారు. . అదేవిధంగా వికలాంగులకు వారికి చేతనైన పనిని గ్రామ పరిధిలోనే కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, సంఘం మండల కార్యదర్శి పెద్దయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బి భాస్కర్ రెడ్డి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హెూం శాఖ మంత్రికి ఘన స్వాగతం పలికిన శిరిశాల రాంబాబు .



అనంతపురం(జనం రిపోర్టర్) : నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అలెగ్జాండర్ హెూటల్లో రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనితని అనంతపురం జిల్లా తెలుగు యువత అధికారి ప్రతినిధి శిరిశాల రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు సమస్యలను హెూంశాఖ మంత్రివర్యులకు తెలియజేశారు.

## సింగరేణి లోని అనేక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 01. సింగరేణి లోని అనేక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ఐ ఆర్ ఎస్ ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి, కోరిన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్. శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ యందు సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ఐ ఆర్ ఎస్ ను రామగుండం శాసన సభ్యులు రాజ్ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ తో కలిసి,సింగరేణి లో ఉన్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఈ కార్యక్రమంలో వారితో పాటు యూనియన్ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

### సీఎండీ దృష్టి కి తీసుకువచ్చిన ప్రధాన సమస్యలు....

1). సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల కోసం 250 గజాల భూమి కేటాయింపు, 30 లక్షల వడ్డీ లేని హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ ప్రయోజనం కల్పించాలి.2). కోల్ ఇండియా ఉద్యోగుల సింగరేణి లోని అధికారుల వలె పెర్క్స్ పై కట్టిన ఆదాయపన్ను యాజమాన్యమే చెల్లించాలి. 3).మారుపేర్ల మార్పు, విజిలెన్స్ సమస్యల ను వెంటనే పరిష్కరించాలి .4). ఆర్ జి , ఎస్ ఆర్ పి , కె జి ఎం ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి, లేదా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా హెల్త్ కార్డులను అందించాలి.5).మెడికల్ అటెండెన్స్ రూల్స్లో మార్పులు చేయాలి .6). అన్ని ఏరియాలలో శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి .7). అన్ని గనుల్లో విశ్రాంతి షెల్టర్లు ఏర్పాటు చేసి, కార్మికుల సామాన్లను భద్రంగా ఉంచుకునేందుకు లాకర్లు కలిగిన అల్మారీలను అందించాలి. 8). అనేక ఉద్యోగ డీజినషన్లు మార్చాలని సెక్యూరిటీ గార్డ్, సెక్యూరిటీ కానిస్టేబుల్ , స్టాఫ్ నర్స్, జూనియర్ నర్సింగ్ ఆఫీసర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ , ల్యాబ్ టెక్నీషియన్, జూనియర్ ల్యాబ్ టెక్నీషియన్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్, చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్ , ఫిట్టర్ ,ఎలక్ట్రీషియన్ జూనియర్ టెక్నీషియన్, ఫిట్టర్ ఎలక్ట్రీషియన్, సీనియర్ టెక్నీషియన్ ఫిట్టర్, ఎ లక్ట్రీషియన్, జనరల్ మజ్దూర్, జనరల్ అసిస్టెంట్, బదిలీ వర్కర్ జనరల్ అసిస్టెంట్,(ట్రైనీ) సి ఐ ఎల్ నిబంధనలకు అనుగుణంగా, శాంప్లింగ్ మజ్దూర్ ల్యాబ్ అసిస్టెంట్ గా మార్చాలి . 9).వివిధ డిస్నిప్లన్ల ప్రమోషన్ పాలసీ, క్యాడర్ స్కీం మార్చాలని సర్వే స్టాఫ్, కెమిస్టులు (క్వాలిటీ కంట్రోల్ విభాగం), అటవీ విభాగం ఉద్యోగులు, పారా మెడికల్ స్టాఫ్, ప్రాజెక్ట్ ఆఫీస్ అసిస్టెంట్లు (పి ఓ ఎ ఎస్ ), మెల్టర్స్ (వర్క్ షాప్), క్లర్కు (2019 మార్గదర్శకాల ప్రకారం పదోన్నతులు),ఎస్ పి సి స్టాఫ్ కోసం పూర్తి స్థాయి క్యాడర్ స్కీమ్ పదోన్నతుల విధానాన్ని పునర్నిర్మించాలి . 10). డిస్మిస్ అయిన ఉద్యోగుల కు కంపెనీ అవసరాల దృష్ట్యా మరో అవకాశం కల్పించాలి.11). ఎన్ -1 విధానం రద్దు చేయాలి . 12). కార్పొరేట్ మెడికల్ బోర్డు వద్ద మెడికల్ అన్ఫిట్ కానీ ఉద్యోగులకు మరో సారి మెడికల్ బోర్డు కి హాజరయ్యే అవకాశం కల్పించాలి .13). సింగరేణి వ్యాపంగా ఉన్న అన్ని ఖాళీలను వెంటనే ఇంటర్నల్ అభర్తులచే భర్తీ చేయాలని కోరారు. ఇందుకుగాను సింగరేణి సిఎండీ సానుకూలంగా స్పందించారని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా సూరారం జిమ్ వేణు జన్మదిన వేడుకలు,



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్) :సూరారం యూనివర్సల్ జిమ్ ప్రోప్రేటర్ వేణు జన్మదిన వేడుకలు మిత్రుల ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన మిత్రులు తో పాటు కలిసి యూనివర్సల్ జిమ్ లో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పూలమాలలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికి ఇలాగే కలిసి నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు వేణు యాదవ్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూరారం ఎరకల్ రాజు, నాని , చిన్న , బోరంపేట్ రాజు ,డాన్ హన్మంత్, పృధ్వి ,సాయి , సుగ్రీవ్ , రమేష్ నాయుడు రాజు గౌడ్ , భాస్కర్ ,మని, రమేష్ , శివ , శ్రీకాంత్ . శేఖర్ , విజయ్ , పెంటయ్య రాజ తదితురులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ లలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి... 100% ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చూడాలి....

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 01. గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పంచాయతీ శాఖ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ,లేబర్ టర్న్ అవుట్ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై కలెక్టర్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన 685 నూతన మరుగుదొడ్ల పనులకు సంబంధించి నిధులు వచ్చాయని, పంచాయతీ కార్యదర్శులు మార్చి 6లోగా సదర నిధులను వినియోగించుకొని, చెల్లింపులు క్లియర్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1930 మంది క్రమబద్ధీకరణ లేని స్థలాల్లో ఇండ్లను నిర్మించుకున్నారని, మార్చి 31 లోపు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు డివిజనల్ పంచాయతీ అధికారులు లబ్ధిదారులను మోటివేట్ చేస్తూ పేమెంట్ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి10 నుంచి 15 వరకు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా ప్లాస్టిక్, చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. గ్రామాలలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 13 గ్రామీణ మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయండి
## తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చి 1: ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్చి 2న. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మేధావులు, బుద్ధి జీవులు, విద్యావంతులు, విద్యార్థులు యువకులు, కార్మికులు కర్షకులు అందరూ ఏకమై రాజ్యాంగ రక్షణకు కంకణ బద్దులు కావలసిన అవసరం ఉందన్నారు. కనుక రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, అధిక సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, మహిళలు, మేధావులు, బుద్ధి జీవులు,విద్యార్థులు, యువకులు, కార్మికులు,కర్షకులు, రైతులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

## ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి డి ప్రసాద్ ఆధ్వర్యంలో 200 ల నిరుపేద జంటలకు సామూహిక వివాహాలు



రాజవొమ్మంగి(జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం బిజెపి మండల అధ్యక్షుడు తాము సూరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేట( పేట)కేంద్రంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించు సామూహిక వివాహాలు జరుపబడునని అన్నారు.జిల్లాలో ఉన్న నిరుపేద కుటుంబాలకు చెందిన నవ వధూ వరులు 200 జంటలకు వివాహాలు శ్రీ శ్రీ శ్రీ త్రిదిండి చినజీయర్ స్వామివారి ఆశీస్సులతో మంగళ వాయిద్యాలతో వేద మంత్రాల సాక్షిగా జరిపించబడినని అల్లూరి జిల్లా ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డి వి డి ప్రసాద్,రాజవొమ్మంగి మండలం నెల్లిమెట్ల గ్రామస్తుడు బిజెపి మండల అధ్యక్షుడు తాము సూరిబాబు తెలిపారు.ఏప్రిల్ చివర వారం లేదా మే మొదటి వారంలో వివాహాలు జరుగుతాయనీ వారు తెలిపారు అల్లూరి జిల్లా వాసులు ఎవరైనా ఈ సామూహిక వివాహాలు నందు పాల్గొనే జంటలు వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ సామూహిక వివాహలలో పాల్గొనే నిరుపేద వధూరులకు నూతన వస్త్రాలు మధుపర్కాలు,కాలికి మట్టెలు,మంగళసూత్రం,తలంబ్రాలు,పూల దండలు కర్పూర దండలు,పెద్దల ఆశీర్వాదములు అందించ బడునని వధూవరుల బంధువులకు వివాహాలు అనంతరం విందు భోజనాలు ఏర్పాటు గలదని తెలిపారు.ఈ ఘన మైన కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.మరిన్ని వివరాలకు9492673017,9490290520 నెంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు

## భర్త మరణిస్తే భార్యకు వెంటనే పింఛన్



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శాంతినగర్లో ఇటీవల వృద్ధాప్య పింఛన్ దారుడు నంబారి అప్పారావు మరణించాడు భర్త మరణిస్తే తక్షణం భార్యకు పింఛన్లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం వాగ్దానాల్లో భాగంగా శనివారం అప్పారావు భార్య లక్ష్మీ కి ఎన్టీఆర్ భోరోసా పింఛన్ అందజేశారు ఈ సందర్భంగా బూత్ ఇంచార్జీ అద్దేపల్లి చిన్నారావు మాట్లాడుతూ భర్త మరణిస్తే భార్యాకు వెంటనే పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగా ఆమె కు పింఛన్ అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్నారావు, సచివాలయం సిబ్బంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు

## ప్రతిభ స్కూల్ లో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు



అమరచింత నర్వ వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :నర్వ మండల కేంద్రం లోని ప్రతిభా స్కూలులో శనివారం సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు.డాక్టర్ సీవీ రామన్ చిత్రపటానికి పాఠశాల కరస్పండెంట్ హన్మంత్ రెడ్డి పూల మాలలు వేశారు.విద్యార్థులు విద్యా విషయాలపై శాస్త్రీయ నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు.వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.పర్యావరణహిత ప్రయోగాలు,సౌరశక్తి విద్యుత్ ఉపకరణాలు తదితర వాటిని ఎగ్జిబిషన్లో పెట్టారు.అంతకంటే ముందు ప్రతిభ పాఠశాలలో ప్రారంభించిన ఐఐటి తరగతుల గురించి ఆ కోర్సు యొక్క ప్రత్యేక ఉపాధ్యాయులు విద్యార్థులకు,తల్లిదండ్రులకు వివిధ అంశాలను వివరించారు.చిన్న తరగతుల నుండే ఐఐటి ని ప్రారంభించి విద్యార్థులకు బోధించడంతో పదవ తరగతి, ఆపై ఇంటర్మీడియట్ చదువులలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు.మారుమూల ప్రాంతమైన నర్వ లో అతి తక్కువ ఫీజులతో ఐఐటి కి అవసరమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడము జరుగుతుందన్నారు.కాబట్టి ఈ యొక్క సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకారాన్ని అందించాలని కోరారు.మా పాఠశాల నుండి ఐఏఎస్,ఐపీఎస్ తో పాటు ఎంతోమంది ని డాక్టర్



లను,ఇంజనీర్ లను చేయాలానే కోరిక దృఢంగా ఉందని కరస్పండెంట్ హన్మంత్ రెడ్డి అన్నారు.దీనికి విద్యార్థుల తల్లి తండ్రులు తమ సహకారం అందిస్తే కచ్చితంగా ఐఏఎస్,ఐపీఎస్ లను చేసి చూపిస్తా అన్నారు.ఐఐటీలో ప్రతిభా సాధించిన విద్యార్థులందరికీ మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందించారు.సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించి తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని వీక్షించిన తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులకు ఆటలు నిర్వహించారు.గెలుపొందిన వారికి బహుమతులు అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపధ్యాయులు,విద్యార్థుల తల్లి దండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవముల చివరి రోజు
## పుష్పశయ్య అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



పెదకాకాని (జనం రిపోర్టర్) :పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో చివరిరోజు శనివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు పుష్పశయ్య అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాతసేవ, హారతులు, మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకము, మహానివేదన జరిగినవి. సాయంత్రం గం. 4.00 నుండి ఆలయ ప్రాంగణములో బ్రహ్మోత్సవములలో భాగముగా మొదటి సారిగా చదుర్వేద పారాయణ వేదసదస్యము నిర్వహించినారు. వేదపండితులను మరియు అర్చకస్వాములను ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ఘనముగా సత్కరించినారు. గం.6.00 నుండి పంచహారతులు, ద్వాథ ప్రదిక్షణములు, పుష్పశయనోత్సవము, ఫలప్రదానములు, దంపతులకు తాంబూలములు, పవళింపు సేవలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు విజయవంతము అయినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు ద్విగిజయముగా నిర్వహించుటకు సహకరించిన వివిధ ప్రభుత్వశాఖల అధికారులకు, పత్రికా ప్రతినిధులకు, స్వచ్ఛంధ సంస్థ సభ్యులకు, గ్రామ పెద్దలకు తదితరులకు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సం/-గోగినేని లీలాకుమార్ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

## నూతన వాహన చట్టాలపై విద్యార్థులతో ర్యాలీ వాహనదారులకు అవగాహన సదస్సు




రాజవొమ్మంగి (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శనివారం అల్లూరి జిల్లా ఎస్పీ,ఏఎస్పీ ఆదేశాల మేరకు స్టేషన్ సీఐ ఎన్ సన్యాసినాయుడు,ఎస్సై నరసింహమూర్తి అధ్యక్షతన స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు నూతన వాహన చట్టాలపై అవగాహన కల్పించే విధంగా ప్లకార్డు లను ప్రదర్శిస్తూ ర్యాలీని నిర్వహించారు.అనంతరం స్థానిక అల్లూరి కూడలి వద్ద మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నూతన వాహన చట్టాలు మార్చి ఒకటవ తేదీ శనివారం నుండి మారనున్నాయని తెలిపారు.వాహనదారులు తప్పక హెల్మెట్,సీట్ బెల్ట్ లను ధరించాలని తెలిపారు.రికార్డ్ లను ఫోర్స్ లో ఉంచాలని, వాహన చట్టాలను ఉల్లంఘించి వారికి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎస్సై నరసింహమూర్తి మాట్లాడుతూ హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పక ధరించకపోయిన,సిగ్నల్ జంప్,రాంగ్ రూట్ లో వెళ్ళినవారికి వెయ్యి రూపాయలు అపరాధ రుసుము విధిస్తామని, మద్యం సేవించి నడిపితే 10 వేలు జరిమానా,లైసెన్సు రద్దు చేయబడునని,లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే 5వేలు జరిమానా,వాహనం సీజ్ చేయబడుతుందని తెలిపారు.వాహనానికి ఇన్స్యూరెన్స్ లేకపోయినా, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాన్ని నడిపినా,బైక్ లపై ముగ్గురు ఎక్కునా,ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించకపోయిన అపరాధ రుసుమును వేసి చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,స్థానికులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో మహిళా చట్టాలపై విద్యార్థినులకు అవగాహన




**రాజవొమ్మంగి (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం అల్లూరి జిల్లా ఎస్పీ,ఏఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ సన్యాసినాయుడు, ఎస్సై నరసింహమూర్తి అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ విద్యార్థినిలు కు స్టేషన్ ఎస్సై,సీఐ లు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు పట్ల అవగాహన కల్పించారు.మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే సహాయం అందించేలా హెల్ప్లైన్ నంబర్లు వారికి తెలియజేసి,అత్యవసర సమయాల్లో కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై,సీఐ లతో పాటు స్టేషన్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు శివ,వెంకటరమణ,విద్యార్థినిలు పాల్గొన్నారు.**

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రంలో బీజేపీ ఏజెంట్లను బెదిరించి, పోలింగ్ బూత్ నుంచి గెంటి వేయించిన అంతర్గాం ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవలి..!!

కందుల సంధ్యారాణి బిజేపి రామగుండం ఇంచార్జ్...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 01. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 27-మార్చ్ -2025 రోజున అంతర్గాం జెడ్పీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా వ్యవహరించి బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశ్యపూర్వకంగా వేధింపులకు గురిచేసి బూత్ ఏజెంట్లని వెళ్లగొట్టారని,శనివారం రామగుండం సీపీ కి ఎస్ ఐ పై చర్యలు తీసుకోవాలని, బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. పోలింగ్ కేంద్రంలో బీజేపీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న కార్యకర్తలను ఎస్ఐ వెంకటస్వామి కాంగ్రెస్ కార్యకర్తలను సెల్ఫోన్తో అనుమతించడం జరిగిందనీ, పోలింగ్ ఆఫీసర్ వారించినా కూడా పట్టించుకోకుండా, ఫోన్ బీజేపీ పోలింగ్ ఏజెంట్లకు ఇవ్వడంతో ఫోన్లో మాట్లాడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బీజేపీ ఏజెంట్లను బెదిరింపులకు గురి చేయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు. గేటు బయట ఉన్న ఎస్ఐ వెంకటస్వామి,కానిస్టేబుల్ రాజేందర్ కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించి బిజేపి నాయకులను అడ్డుకున్నారన్నారు. ఎస్ఐ పూర్తి సహకారంతో కాంగ్రెస్ వారిని సెల్ఫోన్తో సహా అనుమతించి, బీజేపీ నాయకులను గేటు బయటనే నిలిపివేసి, మా పోలింగ్ ఏజెంట్లను బెదిరింపులకు గురి చేయడంతోనే వారు పోలింగ్ కేంద్రం నుండి వెళ్లిపోయారన్నారు. నిరసన తెలుపడంతో ఏసీపీ, ఆర్డీఓ లు స్పందించి. మరొక కార్యకర్తను ఏజెంట్ అనుమతించడం జరిగిందని తెలిపారు..ఎస్ఐ వెంకటస్వామి గతం లో బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశ్యపూర్వకంగా వేధింపులకు గురిచేయడం, కార్యకర్తలు బొట్లు పెట్టుకున్నారని, కాషాయం కండువాలు వేసుకుఎంతున్నారని, పోలీస్ స్టేషన్ కి పిలిపించి గంటల తరబడి పోలీస్ స్టేషన్లోనే నిర్బంధించడం వంటి చర్యలకు పాల్పడ్డారనీ తెలియజేసారు.హనుమాన్ జయంతి, శివాజీ జయంతి ఉత్సవాల నిర్వహణ అనుమతి కోసం ఎస్ వెంకటస్వామి వద్దకు వెళితే గంజాయి తాగేవాళ్ళు అంటూ మమ్మల్ని తీవ్ర అవమానానికి గురి చేయడం జరిగిందనీ అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగే సివిల్ పంచాయితీల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజాకూర్ వీరాభిమానినని చెప్పుకుంటూ, కలుగజేసుకుని సెటిల్మెంట్లకు పాల్పడడం జరుగుతుందనీ,ఎవరైనా ప్రశ్నిస్తే వారిని తిరిగి బెదిరింపులకు పాల్పడుతూ, పీడీ యాక్టు పెడతానుని, రౌడీ షీట్ ఓపెన్ చేస్తానని బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్నాడు అని తెలిపారు. బాధ్యతాయుతంగా పోలీస్ విధులు కాకుండా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ వీరాభిమానినిటూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, ఇతర పార్టీలపై విద్వేషాలు పెంచుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలని ఉద్దేశపూర్వకంగా వేధింపులకు పాల్పడుతున్న అంతర్గం ఎస్ ఐ వేంకట స్వామి వ్యవహార శైలిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.సీపీ కి వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య, నాయకులు సిలివేరు అంజి,మాడ అనీల్ రెడ్డి, కందుల పోచం తదితరులు ఉన్నారు.

## మార్చి 14న పిఠాపురం లో జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



వేలేరుపాడు:(జనం రిపోర్టర్) : మార్చి 14న పిఠాపురంలో జరిగే జనసేన 12 వ ఆవిర్భావ భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలనీ వేలేరుపాడు జనసేన మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ పిలుపునిచ్చారు, ఈయొక్క సభకు వేలేరుపాడు మండలం నుండి కార్యకర్తలు, అభిమానులు, వీరమహిళలు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు, మేచినేని, సంజయ్, కొవ్వాల, క్రాంతి, పట్టాల, సత్తిబాబు, బద్దుల, శివరామ్ ప్రసాద్, కుడియం, భాను, పొట్ల, మోహన్,కెచ్చేల, శ్రీను,బంధం, వీరాస్వామి,నాగుల, వెంకీ,సవలం, వంశీ, దేవిరెడ్డి, సుధాకర్, కొనపాకల, సాయి, కమ్మచిచ్చు, కిరణ్ నాయుడు, గడ్డం, వెంకటేశ్వరరావు,గడిదేశీ, చంటి,వీరమహిళలు తులసి, కళావతి

## ఏడుపాయల జాతర హుండీ
## ఆదాయం లెక్కింపు పూర్తి.. 16 రోజుల్లో ఎంత వచ్చిందంటే..



ఏడుపాయల వనదుర్గ మాత జాతర సందర్భంగా 61.50 లక్షల ఆదాయం వచ్చిందని అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. శనివారం జాతర హుండీ లెక్కింపు కార్యక్రమం రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో గోకుల్ షెడ్లో నిర్వహించారు. పాపన్నపేట, మార్చి01 : ఏడుపాయల వనదుర్గ మాత జాతర సందర్భంగా 61.50 లక్షల ఆదాయం వచ్చిందని అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. శనివారం జాతర హుండీ లెక్కింపు కార్యక్రమం రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో గోకుల్ షెడ్లో



నిర్వహించారు.ఇందులో బంగారం, వెండి వస్తువులు మినహా నగదు రూపంలో రూ.24.56 లక్షలు, ప్రసాద విక్రయాల ద్వారా రూ.28.71 లక్షలు, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.9.80లక్షలు, కేశఖండనం ద్వారా 68.15వేలు, ఒడిబియ్యం ద్వారా రూ.53.95 వేలు ఉన్నాయని చెప్పారు. అలాగే 16 రోజులకు గానూ హుండీని కలుపుకుని మొత్తం 61 లక్షల 50 వేల 237 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఆలయ సిబ్బంది, పోలీసుల బందోబస్తు మధ్యలో ఈ హుండీ లెక్కింపు జరిగింది.ఏడుపాయల వనదుర్గ మాత జాతర ఆదాయం16 రోజులకు గాను6150లక్షల 237 రూపాయాలు వచ్చినట్టు ప్రత్యేక అధికారి అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ ఇఓ చంద్రశేఖర లు వెల్లడించారు. శనివారం జాతర హూండి లెక్కింపు కార్యక్రమం రాజరాజేశ్వరి సేవసమితి ఆధ్వర్యంలో గోకుల్షెడ్లో నిర్వహించారు. ఇందులో బంగార వెండి వస్తువులు మినహా నగదు రూపంలో 24.56 లక్షలు,ప్రసాద విక్రయలు ద్వారా 28 లక్షల 71 వేల 60,ప్రత్యేక దర్శనాల ద్వారా 9లక్షల 800 , కేశఖందనంద్వారా 68 వేల 150రూపాయలు,ఒడిబియ్యం ద్వారా 53 వేల 950రాగ 16 రోజుల హూండిని కలుపుకుని మొత్తం 61 లక్షల 50వేల 237 రూపాయల ఆదాయం వచ్చింది.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది , పోలీస్లు బంధోబస్తు ఏర్పాటు చేశారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com